ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

Bullet Edition

బుధవారం 19 మార్చి 2025 www.prajaasawaramdaily.com SPECIAL EDITION


## త్వరలో ఆమె భారత్‌కు వస్తారు

వాషింగ్టన్ డీసీ : తొమ్మిది నెలల నిరీక్షణ తర్వాత భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ అంతరిక్షం నుంచి పుడమిని చేరారు . రోదసిలో చిక్కుకుపోయిన సునీత, బుచ్ విల్మోర్‌తో పాటు మరో ఇద్దరు వ్యోమగాములను తీసుకొచ్చిన స్పేస్ ఎక్స్ క్రూ డ్రాగన్ 'ఫ్రీడమ్'.. బుధవారం తెల్లవారుజాము సురక్షితంగా ఫ్లోరిడా సముద్ర జలాల్లో దిగింది. వారి రాకను ప్రపంచమంతా ఊపిరి బిగబట్టి చూసింది. ఆమె క్షేమంగా భూమిని చేరుకోవడంతో భారత్‌లోని ఆమె పూర్వీకుల గ్రామంలో సంబరాలు మిన్నంటాయి. ఈ సందర్భంగా సునీత బంధువు విలేకరులతో మాట్లాడారు. ఆమె త్వరలోనే భారత్‌కు వస్తుందని తెలిపారు. తొమ్మిద నెలల ఎదురుచూపుల తర్వాత సునీత సురక్షితంగా తిరిగిరావడంతో గుజరాత్‌లోని ఝూలాసన్‌లో ఆమె బంధువులు, గ్రామస్తులు బాణసంచా కాల్చి డ్యాన్స్‌లు చేశారు. ఆమె బంధువు ఫాల్గుణి పాండ్య గ్రామంలోని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సునీత కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్నామన్నారు. ఆమె భూమిపై దిగిన క్షణాలు అపురూపం అని, అంతా సాఫీగా సాగినందుకు ఆనందంగా ఉందన్నారు. ఎలాంటి సవాళ్లనైనా ఆమె ఎదుర్కోగలదన్నారు. మా అందరికీ ఆమె ఆదర్శం అని తెలిపారు.

# జయహో సునీతా






SUNITA

## విలియమ్స్‌కు ఘనస్వాగతం

వాషింగ్టన్ డీసీ : భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ , మరో వ్యోమగామి బుచ్ విల్మోర్ రాకపై సర్వత్రా హర్షాతిరేకాలు వెల్లువెత్తుతున్నాయి. స్పేస్‌ఎక్స్ క్రూ డ్రాగన్ వ్యోమనౌకలో భూమికి తిరిగొచ్చిన వీరికి యావత్ ప్రపంచం ఆత్మీయ స్వాగతం పలుకుతోంది. ఈసందర్భంగా భారత్‌లో పలువురు కేంద్రమంత్రులు వ్యోమగాములకు వెల్‌కమ్ చెబుతూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు చేశారు.

స్పేస్ ఎక్స్ క్రూ డ్రాగన్ వ్యోమ నౌకలో భూమికి ...

**సరికొత్త చరిత్ర.. : కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్**

"క్రూ డ్రాగన్ సురక్షితంగా భూమిని చేరడం ఆనందంగా ఉంది. భారత పుత్రిక సునీతా విలియమ్స్, ఇతర వ్యోమగాములతో కూడిన బృందం అంతరిక్షంలో ఓర్పుతో, పట్టుదలతో సరికొత్త చరిత్ర లిఖించింది. సునీత అద్భుత ప్రయాణం, అచంచలమైన అంకిత భావం, ధైర్యం, పోరాట పటిమ.. పలువురికి స్ఫూర్తిదాయకం. ఆమె రాక అంతరిక్ష ఔత్సాహికులతో పాటు యావత్ ప్రపంచానికి ఓ వేడుక లాంటి క్షణం. ఆమె విజయాలు మనందరికీ గర్వ కారణం. వారిని క్షేమంగా పుడమికి తీసుకొచ్చిన వారందరికీ కృతజ్ఞతలు"

**గొప్ప క్షణం : కేంద్రమంత్రి జితేంద్ర సింగ్**

"హృదయం ఉప్పొంగే.. ఉత్కంఠకు తెరదించే ఓ గొప్ప క్షణం. అంతరిక్ష అనిశ్చితులను తట్టుకున్న ధైర్యం, దృఢ నిశ్చయం, స్థిరత్వంతో చరిత్ర పుటల్లో నిలిచిపోయిన ఈ ప్రఖ్యాత భారత పుత్రిక రాకను యావత్ ప్రపంచం వేడుకగా చేసుకుంటోంది"

P R A J A A S W A R A M

**డాల్ఫిన్ల.. well come**

సునీత, విల్మోర్, మరో ఇద్దరు వ్యోమగాములు నిక్ హేగ్, రోస్‌కోమోస్ కాస్మోనాట్ అలెక్సాండర్ గోర్బునోవ్‌లను స్వాగతం పలుకుతున్నట్టుగా క్యాప్సుల్ చుట్టూ డాల్ఫిన్లు ఈదడం కనిపించింది. సముద్రంలో ల్యాండైన క్యాప్సుల్‌ను బోట్‌లోకి ఎక్కించేందుకు నాసా సిబ్బంది ప్రయత్నిస్తున్న సమయంలో డాల్ఫిన్లు దాని చుట్టూ చేరాయి.



FOCUS

**ఎప్పుడో తీసుకొస్తామని చెప్పాం..**

**బైడెన్ ఒప్పుకోలేదన్న స్పేస్ ఎక్స్ అధినేత**

భారత సంతతికి చెందిన వ్యోమగామి సునీతా విలియమ్స్ ఎట్టకేలకు భూమికి చేరిన విషయం విదితమే. స్పేస్ ఎక్స్ వ్యోమనౌక 'క్రూ డ్రాగన్' లో సునీత, బుచ్ విల్మోర్ లను తిరిగి సురక్షితంగా భూమిపైకి తీసుకొచ్చింది. ఫ్లోరిడాలోని సముద్రంలో ల్యాండ్ అయిన అనంతరం స్పేస్ షిప్ నుంచి సునీతతో పాటు మరో ముగ్గురు వ్యోమగాములను నాసా అధికారులు వైద్య పరీక్షల కోసం తరలించారు. ఈ సందర్భంగా మరో సేఫ్ ల్యాండింగ్ నిర్వహించిన స్పేస్ ఎక్స్, నాసా బృందాలకు ఎలాన్ మస్క్ అభినందనలు తెలిపారు. అయితే, వారం రోజుల పరిశోధనల కోసం అంతరిక్ష కేంద్రానికి వెళ్లిన సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ లు స్పేస్ షిప్ లో సాంకేతిక సమస్యల కారణంగా అక్కడే చిక్కుకుపోయారు. వారిని అక్కడే వదిలేసి స్టార్ లైనర్ స్పేస్ షిప్ వెనక్కి వచ్చింది.

ఐఎస్ఎస్ లో చిక్కుకుపోయిన వ్యోమగాములను వెనక్కి తీసుకురావడానికి తమ కంపెనీ తరఫున బైడెన్ ప్రభుత్వానికి అప్పట్లోనే ప్రతిపాదన చేశామని స్పేస్ ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ తాజాగా ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. సునీత, బుచ్ లను తీసుకువచ్చేందుకు మరో వ్యోమనౌకను పంపిస్తామని బైడెన్ కు ఆఫర్ ఇచ్చామని, రాజకీయ కారణాలతో ఆయన తిరస్కరించారని మస్క్ ఆరోపించారు. తమ ఆఫర్ కు బైడెన్ అంగీకారం తెలిపి ఉంటే వ్యోమగాములు ఇంతకాలం ఐఎస్ఎస్ లోనే ఉండిపోయే అవసరం ఉండేది కాదని అన్నారు. ఏదేమైనా సునీత, బుచ్ విల్మోర్ లు క్షేమంగా భూమికి తిరిగి రావడం సంతోషకరమని మస్క్ చెప్పారు. వ్యోమగాములను వెనక్కి తీసుకువచ్చే ఆపరేషన్ లో పాలుపంచుకున్న నాసా, స్పేస్ ఎక్స్ సిబ్బందికి మస్క్ ఎక్స్ ద్వారా అభినందనలు తెలియజేశారు.